ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -316 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం 18 ఫిబ్రవరి 2025



ఇంటర్నేషనల్ టెంపుల్ ఎక్స్‌పోలో సిఎం చంద్రబాబు నాయుడు

## భారతీయ సంస్కృతికి
# ఆలయాలే నిదర్శనం



- భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం
- అవి ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు..అభివృద్ధి సూచికలు
- దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక భూమిక
- మన కుటుంబ వ్యవస్థే మనకు నిరంతర బలం
- భక్తుల విరాళాలతోనే పేదలకు సేవచేసే భాగ్యం





**తిరుపతి, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు దేవాలయాలు సజీవ సాక్ష్యాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మన దేశ సంస్కృతితో ఆలయాలకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరులని సీఎం చంద్రబాబు అన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని వ్యాఖ్యానించారు. తిరుపతి వేదికగా 2వ ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పోను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో కలిసి ప్రారంభించారు చంద్రబాబు.. మూడు రోజుల పాటుఈ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కొనసాగనుంది..

మిగతా 2లో



## కొత్త సీఈసీ కోసం
# కేంద్రం కసరత్తులు

- రాజీవ్ కుమార్ పదవీవిరమణ...
- కొత్త సీఈసీ కోసం ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం
- నేటితో ముగియనున్న సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం
- అభ్యంతరం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకత్వం

. ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్: కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ రేపు (ఫిబ్రవరి 18) పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో, నూతన సీఈసీ ఎంపిక కోసం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ ఓ కీలక నోట్ సమర్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ ఎన్నిక కోసం రూపొందించిన చట్టం అంశం సుప్రీం కోర్టులో విచారణలో ఉందని, ఇలాంటి సమయంలో నేడు ఈ సమావేశం నిర్వహించకుండా ఉంటే బాగుండేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పుడంత పట్టుదలకు పోవాల్సిన అవసరం ఏముందని, సుప్రీం కోర్టు నిర్ణయం వచ్చే వరకు ఆగితే బాగుండేదని అభిప్రాయపడ్డారు

మిగతాది 2లో...

## మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు

**పవన్ ప్రతిపాదన మేరకు నిర్ణయం**

**జనసేన విజయం తర్వాత తొలి ఆవార్భావ వేడుకలు**




అమరావతి, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్: జనసేన ఆవిర్భావ వేడుకలకు సంబంధించి ఆ పార్టీ కీలక ప్రకటన చేసింది. మార్చి 14న జనసేన ఆవిర్భావ వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను జనసేనాని పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. సార్వత్రిక ఎన్నికల్లో జనసేన 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో జనసేన కీలకపాత్రను పోషించింది. ఘన విజయం తర్వాత మొదటి ఆవిర్భావ సభ కావడంతో... సభకు భారీ ఏర్పాట్లు చేయనున్నారు. పవన్ కల్యాణ్ ప్రతిపాదన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## గుంటూరు జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం

- కూలీలతో వెళుతున్న ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు
- ముగ్గురు మహిళా కూలీల దుర్మరణం
- ఘటనపై సిఎం చంద్రబాబు, మంత్రుల దిగ్భ్రాంతి క్షతగాత్రులకుమెరుగైన వైద్యం అందించాలని ఆదేశం





గుంటూరు, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్: గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కూలీ మహిళలు ప్రయాణిస్తున్న ఆటోను పల్లె వెలుగు బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో ఏడుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. గాయపడిన వారిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

మిగతా 2లో

## కస్టడీకి ఇవ్వండి

**వంశీని కస్టడీకి కోరుతూ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పోలీసుల పిటిషన్**

**కోర్టులో బెయిల్ పిటిషన్ వేసిన వల్లభనేని వంశీ**

**ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసిన కోర్టు**



## కొత్త రేషన్ కార్డుల జారీకి సిఎం ఆదేశం

**ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో సత్వర చర్యలు**

**అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్**



హైదరాబాద్, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోలేని జిల్లాలో వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో పౌరసరఫరాల శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ, కొత్త కార్డుల జారీపై అధికారులతో చర్చించారు. అలాగే.. ప్రభుత్వం జారీ చేయనున్న కొత్త రేషన్ కార్డులకు సంబంధించి పలు డిజైన్లను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మిగతాది 2లో...

# ప్రజలే ఫస్ట్
## ప్రభుత్వం విధానం

- ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంపై ప్రజల్లో సంతృప్తి
- పాలసీలో తప్పులు ఉంటే సరిదిద్దండి....
- అలసత్వం ఉంటే బాధ్యులపై చర్యలు
- అన్ని వ్యవస్థలు సమగ్రంగా పనిచేయాలి
- పథకాల అమలుపై జిల్లాల వారీగా కూడా రేటింగ్
- ప్రజలు, లబ్దిదారుల నుంచి నిరంతరం అభిప్రాయ సేకరణ
- వారానికి నాలుగు శాఖలపై సమీక్ష
- అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్: ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని....దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిలో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

మిగతాది 2లో...

# జీబీఎస్ వ్యాధిపై ఆందోళన అవసరం లేదు

**అందుబాటులో వ్యాధికి అవసరమైన ఔషధాలు**

**-ఆరోగ్యశృాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**




అమరావతి, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:గులియన్ బారీ-సిండ్రోమ్ జీబీఎస్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో జీబీఎస్ బాధితులకు అందించేం దుకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ వ్యాధి సోకినా 85 శాతం చికిత్స అవసరం లేకుండా తగ్గిపోతుంది. 15 శాతం మాత్రం ఇంజెక్షన్లు ఇవ్వాల్సిన అవసరం వస్తుందని అన్నారు.

మిగతాది 2లో...

# గుంటూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)
సుద్ధపల్లి నుండి కంతేరుకు 10 మంది మహిళా కూలీలు సోమవారం ఉదయం ఆటోలో బయల్దేరారు. చేబ్రోలు మండలం నారా కోడూరు-బుడంపాడు గ్రామాల మధ్య గుంటూరు డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు.. ఆటోను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. మృతులు సుద్ధపల్లికి చెందిన అల్లంశెట్టి అరుణ, కుర్రా నాంచారమ్మ, తోట సీతారాములుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో వ్యవసాయ కూలీల మృతిపై సీఎం విచారం వ్యక్తం చేశారు. కూలీ పనుల కోసం వెళ్తున్న మహిళలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విచారకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై మంత్రి నాదెండ్ల మనోహర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి చెందడం దురదృష్టకరమని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి... బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందిన ఘటన కలచి వేసిందని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ప్రమాద వార్త తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మంత్రి దుర్గేష్ ఫోన్లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. అనంతరం జీజీహెచ్ లో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళుతూ ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు.ఈ సందర్భంగా మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పరామర్శించారు. జీజీహెచ్‌లో మృతుల కుటుంబ సభ్యులను ధూళిపాళ్ల ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళా కూలీలు దుర్మరణం చెందడం విచారకరమన్నారు. చనిపోయిన వారందరూ కూడా రెక్కల కష్టం మీద జీవించేవారు కావడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జీజీహెచ్ వైద్యులకు సూచించామని తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన మహిళల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. బాధితులకు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన రహదారిని మరింత విస్తరించే అంశం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

# భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)
తిరుపతిలో ప్రారంభమైన అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం పలుకుతూ.. ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుంభమేళాలో 55 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని చెబుతూ..ఇదొక మహత్తర ఘట్టమని అన్నారు. అంటే, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని అభివర్ణించారు.. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయారవుతున్నాడు. టెక్నాలజీ వినియోగంతో మనం మరింత ముందుకెళ్లాలి. ఆధ్యాత్మికవైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. కుటుంబ వ్యవస్థ మన దేశానికి అతిపెద్ద బలం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర అన్నారు. దేవుడికి సేవచేయడం అన్నింటికంటే ఎంతో గొప్పది. తిరుమల బాలాజీ అంటే కోట్లాది మంది భక్తుల విశ్వాసం. నమ్మకం. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం. తిరుమలలో 75శాతం పచ్చదనం ఉండేలా చూస్తున్నాం. ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగిస్తాం. దేవుడికి సేవచేయడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం అని చంద్రబాబు అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. నిత్యం లక్షలాది మంది భక్తులు అన్నప్రసాదం తీసుకొంటున్నారు. ప్రపంచ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని మనం కోరుకుంటాం అని చెప్పారు. దేశ విదేశాల్లో బాలాజీ ఆలయాలు పెరుగుతున్నాయి. ఇంకా పెరగాలి. దేశానికి సరైన సమయంలో సరైన నేత ప్రధానిగా ఉన్నారని మోడీ గురించి చెప్పారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో మనం ముందున్నాం. దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టం. 2047 నాటికి మనం నంబర్. 1 లేదా 2కు చేరుకోవాలి. పి4 విధానంలో దేశంలో మౌలికవసతులు మరింత పెరగాలి. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచాం. ఏడు నెలల్లోపే దేవాలయాలకు రూ.134 కోట్లు ఖర్చు చేశామన్నారు.. అర్చకులకు జీతాలు ఇస్తున్నాం. వేద పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నాం. పెద్ద దేవాలయాలకు కమిటీలు వేసి వాటి ద్వారా నిర్వహిస్తున్నాంఅని చంద్రబాబు వివరించారు. కోట్లమంది భక్తులు విరాళాలు ఇస్తున్నారు.. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవ కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం అని బాబు అన్నారు. అన్నదానం ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. దానికి రెండువేల కోట్లు విరాళాలు రూపంలో వచ్చాయి.. ప్రాణాదానం ట్రస్ట్ కు 440 కోట్లు విరాళంగా వచ్చాయని వెల్లడించారు..దేశ, విదేశాలలో వెంకటేశ్వర స్వామి ఆలయాలు పెరుగుతున్నాయి.. ఇంకా పెరగాలని కోరుకుంటున్నానని అన్నారు.. మన సంస్కృతి , వారసత్వ పరిరక్షణకు దేవాలయాలది ప్రధాన పాత్ర అని పేర్కొన్నారు..మరోసారి ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు సీఎం చంద్రబాబు.. దేశానికి సరైనా సమయంలో సరైనా ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్నారని పేర్కొన్నారు.. రాష్ట్రంలో అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. దేవుడి సేవ చేయడం.. అన్నిటికన్నా గొప్పది.. పక్కవాడికి మోసం ఈ జన్మలో కర్మఫలం అనుభవించాలి అంటూ వ్యాఖ్యానించారు. మన దేవాలయాల చరిత్ర ఎంతో పురాతనమైనదని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. దక్షిణ భారత్‌లోని ఆలయాలు చూసి విదేశీయులు ఆశ్చర్యపోతున్నారు. వేల ఏళ్ల క్రితం ఇలాంటి ఆలయాలు ఎలా కట్టారని అడుగుతారు. దేవాలయాల ప్రాంగణాల్లో ఆనాడు విద్యార్థులకు బోధన జరిగేది. ఇవాళ 55 శాతం మంది పర్యాటకులు ధర్మ పర్యటన చేస్తున్నారు. దేవాలయాలతో మన సంస్కృతి ముడిపడి ఉంది. మన జీవితంలో దేవాలయాల పాత్ర విడదీయరానిదని ఫడ్ణవీస్ అన్నారు. 'ప్రయాగ్ రాజ్‌లో కుంభమేళా జరుగుతుంటే తిరుపతిలో ఆలయ కుంభమేళా జరుగుతోందని గోవా సీఎం సావంత్ అన్నారు. రాష్ట్రం, సంస్కృతి, భాష, వేషం వేరైనా మనందరం ఒక్కటే. మన సంస్కృతి ఆలయ సంస్కృతి. సనాతన ధర్మాన్ని ఆచరించడం అందరి కర్తవ్యం. రామ మందిరం నిర్మాణం ప్రతి హిందువుకు ఆకాంక్ష... అలాంటి ఆకాంక్ష మోదీ నేరవేర్చారు. హిందూ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి ఇలాంటి సదస్సు ఉపయోగకరం' అని గోవా సీఎం ప్రమోద్ సావంత్ అన్నారు. కుంభమేళా తరవాత ఇక ఆలయ టూరిజం పెరగడం ఖాయమని అన్నారు.

# ప్రజలే ఫస్ట్ ప్రభుత్వం విధానం

(మొదటి పేజీ తరువాయి)
ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వాలని సిఎం అన్నారు. ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలని...అయితే వాటి అమలులో అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు బాగుంటేనే అన్ని కార్యక్రమాల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని...అప్పుడే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని సిఎం అన్నారు. మెక్కుబడి పనితీరుతో మార్పు రాదుఅనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామని...వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సిఎం అన్నారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని...గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా...మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని సిఎం సూచించారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని....సాధ్యమైనంత ఎక్కువ టెక్నాలజీ వాడాలని సిఎం సూచించారు. శాఖల పనితీరుపై నిరంతరంగా సర్వేల ద్వారా నివేదికలు తెప్పిస్తామని సిఎం అన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ పై వారానికి నాలుగు విభాగాలపై సమీక్ష చేస్తున్న సిఎం....ఈ రోజు దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసి సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందనపై సమీక్ష నిర్వహించారు. ఈ విభాగాల్లో లబ్దిదారులు, ప్రజల నుంచి ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూర్ కోడ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా రివ్యూ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని... ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్ ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం అన్నారు. దీపం పథకందీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్దిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సిఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే...వాటిని డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ తీసుకోవాలని సిఎం సూచించారు. సిలిండర్ల డెలివరీలో ఫిర్యాదులు వస్తే...ఆ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు అకౌంట్ లో జమ అయ్యిందా లేదా అనే విషయంలో ప్రజల నుంచి సమాచారం సేకరించగా... 48 గంటల్లో డబ్బు జమ అవ్వడం లేదు అని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీనికి కారణాలు విశ్లేషించి... సాంకేతికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఎం ఆదేశించారు.ఆర్టీసీ సర్వీసులుఆర్టీసీ సర్వీసులకు సంబంధించి సదరు బస్సు సమయానికి బయలుదేరిందా...నిర్ధేసిరచిన సమయానికి గమ్యానికి తీసుకువెళ్లారా..బస్ స్టాండ్ లో సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఆర్టిసి బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు. బస్ స్టాండ్ లలో మౌళిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా...దాన్ని సరిదిద్దాలని సిఎం సూచించారు. ఇప్పటికి 1100 బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ పెట్టామని అధికారులు చెప్పగా....మొత్తం 11 వేల బస్సులతో పాటు బస్ స్టాప్ లు, బస్ స్టేషన్ లలో కూడా విరివిగా క్యూర్ ఆర్ కోడ్ ఉంచి...ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే బస్ స్టాండ్ లలో ఉండే క్యాంటీన్ లలో ఆహారం, ధరలు వంటి వాటిపైనా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని...తద్వారా నాణ్యమైన సేవలు అందేలా చూడవచ్చని సిఎం అన్నారు.చెత్త నుంచి కంపోస్ట్ తయారీపంచాయతీ రాజ్ శాఖ పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. మీ గ్రామంలో కంపోస్ట్ తయారీ కేంద్రం ఉందా, పని చేస్తుందా...అది ఉపయోగపడుతుందా లేదా అనే ప్రశ్నలతో ఆయా గ్రామస్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 5,859 గ్రామాల నుంచి ఈ మేరకు సమాచారం తీసుకున్నారు. ఈ కేంద్రాలు మరింత ఎఫెక్టివ్ గా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్లడైంది. 2014-19 మధ్య కాలంలో చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని...ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని...మళ్లీ అన్ని కేంద్రాలను వినియోగంలో తేవాలని సిఎం సూచించారు. దీనితో పాటు రేషన్ సరుకుల పంపిణీ పైనా ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో తీసుకోవాల్సిన దానికంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్దిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సిఎం ప్రశ్నించారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం ఇంటింటికీ సరఫరా పై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారణ జరిపాలని సిఎం అధికారులను ఆదేశించారు.కేవలం చర్చలే కాదు...చర్యలు ఉండాలి!ప్రతివారం ఓ నాలుగు శాఖల్లో పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని దానిపై సమీక్ష చేస్తానని సిఎం అధికారులకు తెలిపారు. ప్రతిశాఖ గాడిన పడాలని....సేవల్లో మార్పు కనిపించాలని సిఎం అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ పై కేవలం చర్చించడమే కాదని...పొరపాట్లు, తప్పులు జరిగిన చోట సరిదిద్దాలని, అవినీతికి, నిర్లక్ష్యానికి పాల్పడిన చోట చర్యలు తీసుకోవాలని సిఎం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అయ్యిందని....గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి వ్యవస్థలో, విభాగంలో మార్పు కనిపించాలని సిఎం స్పష్టం చేశారు. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో జిల్లాల వారీగా కూడా ర్యాంకులు ఇస్తామని...వెనకబడి ఉన్న జిల్లాల కలెక్టర్లు దీనికి అనుగుణంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## కొత్త సీఈసీ కోసం కేంద్రం కసరత్తులు

(మొదటి పేజీ తరువాయి)
కాగా, ఈ అంశంలో సుప్రీంకోర్టు ఫిబ్రవరి 22న వాదనలు విననుంది. సీఈసీ ఎంపిక ప్రక్రియను వాయిదా వేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. సీఈసీ నియామకంపై అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి స్టే విధించనందున, ప్రధాని మోదీ నేతృత్వంలోని కమిటీకి మార్గం సుగమం అయిందని ఆ వర్గాలు తెలిపాయి. కోర్టు న్యాయపరమైన అభిప్రాయం కోరడంతో, కోర్టు కోరిన వివరాలు సమర్పించడం జరిగాయని... సీఈసీ ఎంపికకు ఎలాంటి అడ్డంకులు లేవని కేంద్రం భావిస్తోందని పేర్కొన్నాయి.అటు, నూతన సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకంపై రేపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేస్తారని తెలుస్తోంది.

## జీబీఎస్ వ్యాధిపై ఆందోళన అవసరం లేదు

(మొదటి పేజీ తరువాయి)
దీనివ్యాప్తిపై ఆందోళన కలుగుతున్న వేళ ఆయన అధికారులతో సమీక్షించారు. అనంతరం సచివాలయంలో ఆయన ఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జీబీఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. జీబీఎస్ రోగులకు సరిపడా ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు వ్యాధి తగ్గిపోతుందని చెప్పారు. రాష్ట్రంలో 43 జీబీఎస్ కేసులు నమోదు కాగా.. ప్రస్తుతం 17 మంది చికిత్స పొందుతున్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి మొత్తం రోగుల పూర్వాపరాలను పరిశీలించి.. ఈ వ్యాధి సోకడానికి కారణాలు, దారితీసే పరిస్థితులను గుర్తించాలని వైద్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించామని అన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులపై సమీక్షిస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజెక్షన్లు సరఫరా చేస్తున్నాం. అనంతపురం, గుంటూరు, కడప, కాకినాడ, రాజమహేంద్రవరం, విశాఖ జీజీహెచ్‌లలో 749 ఇంజెక్షన్లు ఉన్నాయి. అదనంగా మరో 469 ఇంజెక్షన్లు ఉన్నాయి. వీటిలో 425 ఇంజెక్షన్లను లభ్యత లేని ఇతర జీజీహెచ్‌లకు తరలిస్తున్నాం. అవసరం మేరకు అదనంగా ఈ ఇంజెక్షన్లను కొనుగోలు చేస్తాం. ఈ వ్యాధి బారిన పడినవారికి చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్కో ఇంజెక్షన్ ధర రూ.20వేలు చొప్పున ఉంటుంది. అలాంటివి రోజుకు ఐదు ఇంజెక్షన్లు ఇవ్వాలి. మొత్తంగా ఐదు రోజుల పాటు అందించాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఖర్చు గురించి ఎక్కడా ఆలోచించకుండా.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు తగినన్ని ఇంజెక్షన్లను అందుబాటులో ఉంచుతోందని మంత్రి సత్యకుమార్ వివరించారు.

## కస్టడీకి ఇవ్వండి

### వంశీని కస్టడీకి కోరుతూ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పోలీసుల పిటిషన్

అమరావతి, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:
సత్యవర్ధన్ అనే దళిత వ్యక్తిని కిడ్నాప్ చేశారంటూ వైసీపీ నేత వల్లభనేని వంశీని అరెస్ట్ చేసిన కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రస్తుతం జైల్లో రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని పోలీసులు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేశారు.
ఇదే సమయంలో వంశీ తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాను అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నానని... జైల్లో తనకు బెడ్ ఇప్పించాలని, ప్రత్యేక వైద్య సదుపాయాలు కల్పించాలని, ఇంటి నుంచి భోజనాన్ని అనుమతించాలని పిటిషన్ లో కోరారు. తనపై కుట్రపూరితంగా, కక్షపూరితంగా కేసు పెట్టారని పేర్కొన్నారు. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశాననేది తనపై అక్రమంగా పెట్టిన కేసు అని చెప్పారు. ఇద్దరి పిటిషన్లను కోర్టు విచారణకు స్వీకరించింది. ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది.జైల్లో వల్లభనేని వంశీ నేలపైనే పడుకుంటున్న సంగతి తెలిసిందే. ఆయన ఉంటున్న సెల్ వద్ద పోలీసులు బందోబస్తును పెంచారు. వంశీ బయటకు కనపడకుండా సెల్ కు అడ్డంగా పరదా కట్టారు. జైల్లో బ్లేడ్ బ్యాచ్ లు, గంజాయి కేసుల్లో ఇరుక్కున్న వారు ఉండటంతో... వారి నుంచి వంశీకి అపాయం కలగకుండా జైలు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి సిఎం ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)
అలాగే.. వచ్చే ఉగాది నుంచి రేషన్ కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీమళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని.. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జనవరి 26న కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను తెలంగాణ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ ఆగిపోయింది. కొందరికి రేషన్ కార్డులు జారీ చేసి.. మరికొందరికి ఇవ్వకపోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీంతో అప్రమత్తమైన సీఎం రేవంత్.. రేషన్ కార్డుల జారీపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎమెల్సీ కోడ్ అమల్లో లేని జిల్లాలో వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే.. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో మాత్రం ఎన్నికల కోడ్ అమల్లో లేదు. సీఎం ఆదేశాలతో ఈ మూడు జిల్లాల్లో రేషన్ కార్డుల జారీ పక్రియ షురూ కానుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి కమిషనర్ శాసనాలు ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ అర్హులందరికీ అందుబాటులోకి రానివ్వాలని, ఈ పక్రియ త్వరగా ప్రారంభించమని ఆయన్ని కోరారు. ఈ సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్న జిల్లా కేంద్రాలు మినహాయించి మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ వంటి జిల్లాల్లో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియను ప్రారంభించనున్నారు. రేషన్ కార్డుల తొలగింపు విధానంలో ఎన్నికల కోడ్ ఉనికి చాలా సమయానికి మలచేందుకు గమనించి, మొదటి సారి ఎంపిక చేయడానికి ప్రత్యుత్తరంగా జారీ లో తిరుగుబాటు పనిలో దీర్ఘ కార్యక్రమాలు ఉండాయి.

## కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు

### తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసిన లోకేశ్

ప్రయాగరాజ్ ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:



కుంభమేళాలో మంత్రి లోకేశ్ దంపతుల పుణ్యస్నానాలు చేశారు.తర్పణాలు వదిలి, వస్త్రాలు దానం చేసారు. కుంభమేళా ముగింపు దశకు వస్తున్న క్రమంలో వీరు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకుని వేకుమ జామునే స్నానాలు ఆచరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పాల్గొన్నారు. త్రివేణి సంగమంలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ నుంచి వీఐపీలు, ప్రముఖులు, సామాన్య ప్రజలు ఇలా ఎంతో మంది పుణ్యస్నానాలు చేశారు. తాజాగా ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు కూడా మహాకుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. ఆపై పితృదేవతలను స్మరించుకుంటూ బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు.. ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి వెళ్లారు.

# సైబర్ నేరాల నివారణకు సైబర్ స్మార్ట్ అవగాహన కార్యక్రమం

## ఎపి పరిశ్రమలు ,వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్.- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్









**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్**
సైబర్ నేరాల నివారణకు, అవగాహన కు పోస్టర్స్ , వీడియోలు ఆవిష్కరణ చేసిన మంత్రి జిల్లా ఎస్పీ సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలో, పట్టణాలు, గ్రామాలలో అవగాహన సదస్సులు .ఇటీవల సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల నివారణకు ఈరోజు కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో కర్నూలు ఆర్ ఎస్ రోడ్డులోని స్థానిక కె వి ఆర్ కళాశాల లో విద్యార్థినిలకు నేను సైబర్ స్మార్ట్ ' అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అవగాహనతోనే సైబర్ నేరాల బారిన పడకుండా ఉండగలమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన ఏర్పరచుకొని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఎపి పరిశ్రమలు %c% వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ , జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు సోమవారం తెలిపారు. వివిధ రకాల సైబర్ నేరాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన సైబర్ నేరాల లఘు చిత్రాలను ప్రోజెక్టర్ ద్వారా ప్రదర్శించి, సదస్సుకు హాజరైన విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఎపి పరిశ్రమలు %c% వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ గారు , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సైబర్ నేరాల పోస్టర్లను, వీడియోలను ఆవిష్కరించారు. సైబర్ నేరాల అవగాహన పోస్టర్లను, వీడియోలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎపి పరిశ్రమలు %c% వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ...

సైబర్ నేరాల బారిన పడకుండా ముఖ్యంగా మహిళలు, యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. కస్టమ్స్ అధికారులమని, పోలీసు, బ్యాంకు అధికారులమని నిజంగా , స్వయంగా మాట్లాడినట్లు మోసాలకు పాల్పడతున్నారన్నారు. ఫేక్ కాల్స్ అయినప్పటికి అది నిజమని నమ్మి మోస పోతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలను హ్యాక్ చేయడానికి సైబర్ నేరగాళ్ళు ప్రయత్నిస్తుంటారని, స్ట్రాంగ్ పాస్ వర్డ్స్ ఉంచుకోవాలన్నారు. ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వంటి సోషల్ మిడియాలలో జాగ్రత్త గా ఉండాలన్నారు. నిజమైన ఫోటోలు, ఫేక్ ఫోటోలు గుర్తుపట్టలేనంతగా మార్ఫింగ్ చేసి మోసాలు చేస్తున్నారన్నారు. విద్యార్థినులు చదువు పై శ్రద్ధ వహించాలన్నారు. పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండి, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ

ఇటీవల కాలంలో ప్రస్తుత సమాజంలో స్మార్ట్ ఫోన్లు ఎక్కువగా అవుతున్నాయి. టెక్నాలజీ పెరగడంతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. డిజిటల్ అరెస్టు, జాబ్ ఫ్రాడ్స్ , కెవైసి మరియు ఓటిపి మోసాలు, పెట్టుబడి మోసాలు , కోరియర్ ఫ్రాడ్స్, ఆధార్ కార్డు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని, లింకు వస్తుంది క్లిక్ చేయాలని, జాబ్ ఇస్తామని చెప్పి అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారన్నారు. 1) డిజిటల్ అరెస్టు, 2) కెవైసి - ఓటిపి ఫ్రాడ్స్, 3) జాబ్ ఫ్రాడ్స్ , 4) ఇన్వెస్ట్ మెంట్ ఫ్రాడ్స్ వంటి లఘు చిత్రాల ద్వారా జిల్లా వ్యాప్తంగా రేపటి నుండి విద్యా సంస్థలు, పాఠశాలలు, కళాశాలలు, పట్టణాలు, గ్రామాలలో సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ నేరాల గురించి ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి సమాచారం అందించి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేస్తే తప్పక న్యాయం జరుగుతుందన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ cybercrime.gov.in లో బాధితులు వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారులను సంప్రదించి సైబర్ నేరం జరిగిన వివరాలను తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు కెవి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వి వి సుబ్రమణ్య కుమార్, క్లస్టర్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ డి వి ఆర్ సాయి గోపాల్ , క్లస్టర్ యూనివర్సిటి రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ పోలీసు అధికారులు మరియు సైబర్ ల్యాబ్ సిబ్బంది , కెవిఆర్ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

### మహా శివరాత్రి కి పానీకేశ్వర స్వామి దేవస్థానంలో

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని ప్రజా సంఘాల డిమాండ్



పాణ్యం,ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:,పాణ్యం స్థానిక మండలం లోని మహాశివరాత్రి కీ పానికేశ్వర దేవాలయం లో భక్తులుకు త్రాగునీరు, అన్నదానం ఏర్పాటు చేయండి. తహసీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డికి ప్రజలు విద్యార్థి ప్రజా సంఘాలు, వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతనమైన దేవాలయం పానీకేశ్వర స్వామి దేవాలయం ఉన్నది ఇది రాజుల కాలం నాటి ది దీనికి ఒక ప్రత్యక చరిత్ర ఉన్నది. ఇక్కడప్రతి సంవత్సరము చుట్టూ 20 గ్రామాలనుండి ఇక్కడకీ మహా శివరాత్రి ఉత్సవాలు చూడటానికి ప్రజలు దాదాపుగా 30,000 మంది ప్రజలు పాల్గొంటారు. అక్కడ. మహిళలుకు బాత్ రూంలు,వస్త్రాలు మార్చుకొనుటకు గదులు లు లేవు. భక్తులకు, త్రాగుటకు నీరు,కల్పించి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరారు, కార్యక్రమంలో కె జె,శ్రీనివాసరావు, వెంకటాద్రి, ప్రతాప్, దేవరాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:** కర్నూల్ స్పోర్ట్స్ న్యూస్ :ఫిబ్రవరి 19వ తేదీన సీనియర్ మహిళలు, జూనియర్స్ బాలుర ఉమ్మడి జిల్లాల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు.. నంద్యాల జిల్లా ఆర్జీఎం కళాశాల మైదానంలో ఈ నెల 19వ తేదీన సీనియర్ మహిళలు, జూనియర్ బాలురు విభాగంలో ఉదయం 10 గంటలకు హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి %ణతీ%. రుద్రారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో జూనియర్ బాలురుకు 1.1.2005 తర్వాత జన్మించిన వారు అర్హులు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డుతో హాజరుకావాలని కోరారు. వివరాలకు 99402 22232, 70131 11743 చరవానిలకు సంప్రదించాలని కోరారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

### - సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:
కర్నూల్ నగరంలోని 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ నగర్, దవ్లత్ నగర్, రోజా వీధిలో సచివాలయం ముందు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యుడు మహబూబ్ బాషా అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ మాట్లాడుతూ అమీర్ హైదర్ ఖాన్ నగర్, దౌలత్ నగర్, రోజా వీధిలలో రోజువారి పనులు చేసుకుని జీవనం కొనసాగించే నిరుపేదలు ఇల్లు లేక, ఇల్లు ఉండి రెండు, మూడు కుటుంబాలు ఒకే ఇంట్లో కాపురం చేస్తున్నారని అటువంటి కుటుంబాలకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కర్నూల్ నగరంలో 15 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ హయంలో ఇచ్చిన ఇల్లు తప్ప ఆ తర్వాత అధికారం చేపట్టిన తెలుగుదేశం కానీ వైసీపీ గాని ఏ ఒక్కరికి ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం హయాంలో తిడుకో ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసినప్పటికీ ఇప్పటికీ లబ్ధిదారులకు ఇచ్చిన దాఖలాలు లేవని బ్యాంకు అధికారులు మాత్రం లబ్ధిదారులకు డబ్బులు కట్టమని నోటీసులు పంపిస్తున్నారని కనుక వీడ్కోయిన్లను తక్షణమే లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.




ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు నేను అధికారంలోకి వస్తే ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు గాలి మూటలుగ మిగిలిపోయాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు తల్లికి వందనం, విద్యా జీవన, రైతు భరోసా, 50 ఏళ్లకే పెన్షన్ లాంటి హామీలు ఆటకెక్కాయ్ అని దుయపట్టారు. ఎన్నికలకు ముందు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేపట్టిన తర్వాత ఏమి చేయాలన్న డబ్బులు లేని పరిస్థితి ఉన్నదని ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నాడని విమర్శించారు. కూటమిలో భాగంగా బిజెపితో జత కట్టిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విభజన హామీలు నెరవేర్చుటకు ఇది మంచి అవకాశం అని ఆ వైపున ఏ మాత్రం ప్రయత్నం చేయడం లేదని ఇది చంద్రబాబు నాయుడు చేతగానితనానికి నిదర్శనమని విమర్శలు గుప్పించారు. మన రాష్ట్రం నుంచి గెలుపొందిన పార్లమెంటు సభ్యులు కూటమిలో భాగస్వాములుగా ఉంటూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి రావలసిన నిధులను రాబట్టడంలో విఫలమయ్యారని, ఇది కూటమి యొక్క వైఫల్యమేనని దుయ్యబట్టారు. ప్రజల చేత ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టిన శాసన సభ్యులు గానీ పార్లమెంట్ సభ్యులు గానీ అన్ని రాజబోగాలు అనుభవిస్తున్నారని, ఓట్లేసిన ప్రజలకేమో అనేక రకాల భారాలు మోపుతున్నారని ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నించారు. అయ్యా చంద్రబాబు నాయుడు గారు! ఇల్లు లేని గ్రామీణ ప్రాంత ప్రజలకు మూడు సెంట్లు, ఇల్లు లేని పట్టణ ప్రాంత ప్రజానీకానికి రెండు సెంట్లు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తానని నీ నోటి ద్వారా పలికిన వాక్కులను నీవు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రజల పట్ల నీకు చిత్తశుద్ధి ఉంటే ఇల్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని లేనిచో సిపిఎం పార్టీగా ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు షానాజ్, బి.లక్ష్మీదేవి, ప్రజానాట్యమండలి నాయకురాళ్ళు లక్ష్మి, సరిత, సిపిఎం పార్టీ కార్యకర్తలు శివయ్య ఆచారి, నాగేంద్ర, కృష్ణ, ఆది, సికిందర్, మూస తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17(రిపబ్లిక్ న్యూస్)**
అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి నిర్మల డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కర్నూలు అర్బన్ సిడిపిఓ కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించారు బాలదుర్గమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పేద గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు ఎంతో సేవ చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు మరియు హెల్పర్లకు వేతనాలు పెంచకపోవడం చాలా దురదృష్టకరమని వారన్నారు 42 రోజుల సమ్మె చేసిన సందర్భంగా గత ప్రభుత్వం వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిందని ప్రభుత్వం మారిన తర్వాత కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చలేదని వెంటనే గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు 2019 నుండి ఇప్పటివరకు అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు పెండింగ్ లో ఉన్న సెంటర్అద్దెలు టి ఏ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు .రకాల యాప్లు పెట్టడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులకు పనివారం పెరిగిందని అన్నీ కలిపి ఒకే యాప్ గా మార్పు చేయాలని కోరారు పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం గోపాల్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేణుకమ్మ సిఐటియు న్యూ సిటీ కమిటీ కార్యదర్శి సిహెచ్ సాయి బాబా ఓల్డ్ సిటీ కమిటీ కార్యదర్శి విజయ్ తదితరులు మాట్లాడారు సిఐటియు నగర నాయకులు సుధాకర్ అప్ప మహమ్మద్ రఫీ నరసింహులు కర్నూలు సిఐటియు మండల కమిటీ కార్యదర్శి హుస్సేనయ్య సిఐటియు నగర నాయకులు ఏసు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి సునీత సరళ కృష్ణవేణి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.






# అనుమతులు లేకుండా పుట్టుకొస్తున్న

## ఆసుపత్రులపై చర్యలు లేవా..




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్
ప్రవేట్ ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు లేవు అధికారుల పర్యవేక్షణ లేదుప్రవేట్ ఆసుపత్రిలో ఆర్.ఎం.పీల దందా ప్రవేట్ ఆసుపత్రిలపై చర్యలు తీసుకోవాలనినర్సెస్ - నర్సింగ్ స్టూడెంట్స్ ,అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయుడు డిమాండ్ సంకల్ప వారధి రాష్ట్రంలో అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి అని నర్సెస్ నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయుడు డిమాండ్ చేశారు. కర్నూల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనుమతులు లేకుండా పుట్టుకొస్తున్న ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో కనీస మౌలిక సదుపాయాలు లేకుండా దందాల నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రుల పర్యవేక్షణలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వైఫల్యం చెందారన్నారు. ప్రవేట్ ఆసుపత్రిలో కర్నూల్ నగరంలో కనీసం మౌలిక వసతులు లేకుండా, అన్ క్వాలిఫైడ్ సిబ్బందితో ఆసుపత్రిలో నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ లకు కనీస మౌలిక వస్తువులు లేకుండా పని ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఆసుపత్రిలో నర్సులకు కనీస వసతులు లేకుండా సపరేట్ ఫుడ్ సెక్షన్ లేకుండా చాలీచాలని జీతాలతోపనిచేస్తున్నారన్నారుప్రభుత్వం స్పందించి నర్సింగ్ లకు సరైన వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఆసుపత్రిలో ఆర్ఎంపీలతో దందాలు నిర్వహిస్తూ ప్రజల నుంచి ఆస్పత్రి యాజమాన్యం దోచుకుంటున్నారన్నారు. ఎంత జరుగుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రవేట్ ఆసులోపత్రుల దందాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# సుచిర్ ఇండియా ఫౌండేషన్ అందించిన ఉత్తమ ఛాత్రాలయ పురస్కారం అందుకున్న పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి

**నంద్యాల ఫిబ్రవరి 17( రిపబ్లిక్ న్యూస్) :**
సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు హైదరాబాద్ నగరం నందు నిర్వహించిన అవార్డు ఫెస్టివల్ లో నంద్యాల పట్టణం ఎన్జీఓ కాలనీలోని లిశ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ఉత్తమ ఛాత్రాలయ పురస్కారం అవార్డును అందుకున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఉత్తమ డైరెక్టర్ గా ఛాత్రాలయ పురస్కార అవార్డును నంద్యాల జిల్లాలోని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి అందుకున్నారు. హైదరాబాద్ లోని లలిత కళా తోరణం పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించిన సుచిర్ ఇండియా అవార్డు ప్రధానోత్సవంలో వరుసగా రెండోసారి ఉత్తమ డైరెక్టర్ గా ఛాత్రాలయ పురస్కారం




అవార్డును పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డికి ఫౌండేషన్ చైర్మన్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రముఖ సినీ యాక్టర్ రావు రమేష్ చేతుల మీదుగా అవార్డును అందించారు. అతిథులు మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని అమలు పరుస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయిలో చేరుస్తున్న పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డికి సుచర్ ఇండియా ఫౌండేషన్ తరపున ఉత్తమ ఛాత్రాలయ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. గత 23 సంవత్సరాలుగా విద్యారంగంలో అనేక విజయాలు సాధిస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత షేక్షావలి రెడ్డి అందుకున్నారు. ఉత్తమ విద్య ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తూ మారుతున్న విద్యాభిప్రాణాలకు అనుగుణంగా బోధన సాగిస్తున్న డైరెక్టర్ గా పేరు ప్రఖ్యాతలు పొందారు. పురస్కార అవార్డు గ్రహీత పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి మాట్లాడుతూ తనకు ఉత్తమ డైరెక్టర్ గా ఛాత్రాలయ పురస్కారం అందించిన సుచర్ రిండియా చైర్మన్ లయన్ కిరణ్ కుమార్ కు, పురస్కారం అందించిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పాదయాత్ర చేసే శివ స్వాముల కొరకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు

### :-ఇ.వి.నాగలక్ష్మి దేవి (పీహెచ్సీ వైద్యాధికారిణి).



**పాములపాడు ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్):-** పాములపాడు మండలంలో, శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే శివ స్వాముల కొరకు కే.జీ.రోడ్డు వెంట ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల డాక్టర్ ఈ.వీ.నాగలక్ష్మి దేవి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యాధికారిణి-ఇ.వి.నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ జూటూరు సాయిబాబా దేవాలయం దగ్గర ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో ఏఎన్ఎం ఐ.శ్వేత, రుద్రవరం ఆశ వర్కర్ ముద్రగడ.లక్ష్మీదేవి, తుమ్మలూరు ఆశ వర్కర్ జి. లలితమ్మ, అదేవిధంగా పాములపాడు వైద్యశాల దగ్గర ఎంపీహెచ్ఏ (ఫిమేల్)- వై.ఆశీర్వాదమ్మ, ఆశ వర్కర్లు- కే.వెంగమ్మ, ఏ.నాగమణి, మొగిలీశ్వరమ్మ, ఆయా సచివాలయ సిబ్బంది పాదయాత్ర చేసే శివ స్వాములకు, తదితరులకు వారి అనారోగ్య ఇబ్బందులు తెలుసుకొని, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సీరియస్ కేసులు ఏమైనా ఉంటే పాములపాడు పీహెచ్సీ గానీ, ఆత్మకూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గానీ 108 అంబులెన్స్ ద్వారా తరలించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.?

### ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో

# ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్

**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 17:( రిపబ్లిక్ న్యూస్)**
ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అదనంగా రెండు ఆర్ఓ మినరల్ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి.భరత్ పేర్కొన్నారు...
సోమవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని సదరం క్యాంప్, ఓపి విభాగం వద్ద సిఎస్ఆర్ నిధుల కింద 2 లక్షల 60 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు మినరల్ వాటర్ ప్లాంట్ లను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి వర్యులు టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రారంభించారు.. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా ఆసుపత్రికి వచ్చే రోగులకు త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశ్యంతో అదనంగా రెండు మినరల్ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.... ఓపి విభాగానికి ప్రతి రోజు 2 వేల మంది రోగులు వచ్చే అవకాశం ఉన్నందున ఓపి విభాగం వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సదరం క్యాంప్ లు,సర్జికల్ బ్లాక్, ప్లాస్టిక్ సర్జరీ, బర్న్స్ వార్డు లకు వచ్చే ప్రజలకు







కూడా త్రాగు నీటి ఇబ్బంది లేకుండా ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు..ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి, కలెక్టర్
ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిని మంత్రి, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..పేషెంట్లు ఇబ్బంది పడకుండా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి డాక్టర్లను ఆదేశించారు.. వైద్యులు డ్యూటీ సమయంలో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని మంత్రి వైద్యాధికారులను సూచించారు..ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా మెలగాలన్నారు... సాంకేతిక పరికరాలను పరిశీలిస్తూ ఏవేవి పని చేయడం లేదని.మంత్రి ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరి%శీ%టెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.. పిజి టీచింగ్ కొరకు, పేషెంట్ కేర్ కి అవసరమైన ఓసీటీ మెషిన్, విజువల్ ఫీల్డ్ అనలైజర్, జనరేటర్ అవసరం ఉందని వైద్యాధికారులు మంత్రి దృష్టికి తీసుకొని రాగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు..కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కోకో కోలా కంపెనీ మేనేజర్ ముకుంద్ త్రివేది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 ( రిపబ్లిక్ న్యూస్):** సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష గారు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వాటిని వెంటనే అమలు చేయాలని కోరుచూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు రేపు 18.2.2025వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్లేట్లు గరిటలతో శబ్దం చేస్తూ నిరసన కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమమునకు అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు, అనుబంధ సంస్థల నాయకులు, సిటీ కాంగ్రెస్ కమిటీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనవలసిందిగా జిలాని భాష గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు కే వెంకటరెడ్డి, షేక్ రియాజుద్దీన్, ఖాద్రి పాషా, అనంతరత్నం మాదిగ, ఈ లాజరస్, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న, ఆర్ ప్రతాప్ వశీభాష, మా భాష, అభి నాయుడు పాల్గొన్నారు.

# మిర్చి పంటకు కనీస మద్దతు ధర ప్రకటించాలి...

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్

**దేవనకొండ ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్) :**
సోమవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాషా అధ్యక్షతన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ ,సీనియర్ నాయకులు బజారి, మహబూబ్ బాషా లు మాట్లాడుతూ ఖరీఫ్ ,రబీ సీజన్లో మండలంలో 4 వేల ఎకరాలలో మిర్చి సాగు చేశారని మిర్చి సాగుకు పెట్టుబడులు చాలా విపరీతంగా వస్తాయని అయినా ఆశతో రైతు పెట్టుబడులు పెట్టి కాయకష్టం చేసి పంటను పండించిన అనంతరం మొక్కుబడిగా క్వింటంకు 8 వేల నుండి 11 వేల రూపాయల ధర పోవడం వలన రైతుకు దిక్కుతోచని పరిస్థితి కనపడుతుందని ఈ పరిస్థితిలో ప్రభుత్వం జోక్యం చేసుకొని మిరప పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు డిమాండ్ చేశారు బ్యాడిగా రకం మిర్చి క్వింటానికి 50 వేలు గుంటూరు మిరప కు 25 వేలు మద్దతు ధరగా ప్రకటించాలని వారు డిమాండ్






చేశారు మిరప వేసిన నష్టపోయిన రైతాంగానికి ఎకరాక లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలని కోరారు రైతుల అప్పులు పాలు అయిన నేపథ్యంలో బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు రైతు లేనిదే రాజ్యం లేదు అనేటటువంటి నాయకులు మిర్చి రైతుల తరపున మాట్లాడాలని వారి కోసం రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో లేదని దాటవేత ధోరణి అవలంబిస్తూ రైతును తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు రైతులకు గిట్టుబాటు ధర వచ్చేటట్టు ప్రభుత్వం జోక్యం చేసుకొని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు లేకుంటే రైతుల మరింత అప్పుల్లో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి ఉంటుందని వాపోయారు పేర్కొన్నారు రైతుల కష్టాలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు ,కార్మిక సంఘం నాయకులు పాండు, లక్ష్మిరెడ్డి, సుధాకర్, రవీంద్ర, లోకయ్య, నాగేంద్ర, బలరాముడు, రాముడు, మహేష్ అదేవిధంగా వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# .పెద్దపాడు ప్రభుత్వ ఎస్. సి, దామోదరం సంజీవయ్య బాల సదన్ హాస్టల్స్ ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా జడ్జి జి. కబర్ధి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 ( రిపబ్లిక్ న్యూస్):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి శ్రీ జి. కబర్ధి ,కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు రాష్ట్ర న్యాయ సేవల అధికారం ఆదేశాల మేరకు సోమవారం పెద్దపాడు నందు గల ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ మరియు దామోదరం సంజీవయ్య బాల సదన్ హాస్టల్స్ ను తనిఖీ చేసి ఆ హాస్ట ల్స్ లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతాము అని తేలేయజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ కెమెరామెన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 17(రిపబ్లిక్ న్యూస్)**
ఏబీఎన్ - ఆంధ్ర జ్యోతి స్టాఫ్ కెమెరామెన్ సురేంద్ర ఏ చిన్నా కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను తన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేయడం జరిగింది.



కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న చిన్నా ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం దిక్కులేని కుటుంబంగా మారిందని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, కే నాగరాజు, జిల్లా గౌరవ సలహాదారులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, శ్రీనివాస్ గౌడ్, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ సుంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, వీడియో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు స్నేహాల్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి గతంలో ఆకస్మికంగా మృతి చెందిన జర్నలిస్టుల కు ప్రభుత్వం తరుపున ఏ విధంగా సాయం చేశారో..? ఆ వివరాలు ఇవ్వాలని కోరారు. అలాగే చిన్న భార్య కు ప్రభుత్వాసుపత్రిలో ఖాళీలు ఉంటే నర్సుగా చేర్పించడానికి సిఫార్సు చేస్తానని చెప్పారు. పూర్తి వివరాలతో మళ్ళీ కలవాలని, తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. మంత్రిని కలసిన వారిలో యూనియన్ నాయకులు సూర్యబాబు, ఇంతియాజ్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# పెరుగుతున్న సైబర్ మోసాలు

### : ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ట్రాఫిక్ CI హెచ్చరిక

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్)**
పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ట్రాఫిక్ CI S. మన్సరుద్దీన్ హెచ్చరించారు.కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుతం నేరగాళ్లు పోలీసు, CBI, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల పేరుతో ఫోన్లు చేసి, "డిజిటల్ అరెస్ట్" పేరుతో బెదిరిస్తూ, ఖాతాదారుల నుండి డబ్బులు కాజేస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే, నేరగాళ్లు మిమ్మల్ని వీడియో కాల్లో బెదిరించి, మీరు ఏదో నేరం చేశారని నమ్మించి, డబ్బు గుంజడం. వీడియో కాల్స్ ద్వారా కూడా మోసాలకు పాల్పడుతున్నారు. OTP లు, నకిలీ వెబ్సైట్లు, సోషల్ మీడియా మోసాల ద్వారా కూడా ప్రజలను మోసగిస్తున్నారు. కావున ప్రజలు ఎటువంటి అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్లు వచ్చినా స్పందించవద్దని సూచించారు.ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే 1930




టోల్ ఫ్రీ నంబర్కు లేదా జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (cybercrime.gov.in) లో ఫిర్యాదు చేయాలని, మీ బ్యాంకును సంప్రదించాలని ఆయన తెలిపారు.కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్ మాట్లాడుతూ, ఖాతాదారులకు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కెనరా బ్యాంకులో సురక్షితమైన సేవలు అందిస్తున్నామని, సురక్షితమైన పెట్టుబడుల కోసం కెనరా బ్యాంక్లో డిపాజిట్ చేయాలని సూచించారు. ఆన్లైన్ బెట్టింగులు, ప్రైవేట్ వ్యక్తులు, మోసపూరిత చిట్ఫండ్ సంస్థల బారిన పడకుండా ఉండాలని సూచించారు.లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్రరావు, ముఖ్య సూచనలు చేశారు: లి అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్ల పట్ల జాగ్రత్త వహించండి. మీ వ్యక్తిగత, ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దు. అనుమానాస్పద లింక్లపై క్లిక్ చేయవద్దు. మీ బ్యాంక్ ఖాతాను క్రమం తప్పకుండా




పర్యవేక్షించండి. ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి.కెనరా బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ చేస్తున్న సందర్భంలో ప్రజలకు కెనరా బ్యాంక్ అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ STBC కాలేజ్ గ్రౌండ్స్ నుండి ప్రారంభమై, ఐదు రోడ్ల జంక్షన్, పార్క్ రోడ్డు, DVR హెూటల్ మీదుగా కెనరా బ్యాంక్ రీజినల్ ఆఫీస్కు చేరుకుంది.కెనరా బ్యాంకు కర్నూలు రీజినల్ ఆఫీస్ డివిజనల్ మేనేజరు గౌతమ్, సురేష్ మరియు టౌన్ బ్రాంచ్ మేనేజర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమైన హెూంమంత్రి అనిత




**కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కర్నూల్ నగర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి సుజాత రామకృష్ణ హాజరై మహిళనుద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్న రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మహిళలపై దాడులు అత్యాచారాలు హత్యలు జరుగుతూనే ఉన్నాయని దీనికంత కారణం రాష్ట్ర ప్రభుత్వ అని చెప్పుకోవడానికేమో మహిళ హెూం మంత్రి ఉన్నది కానీ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని మహిళలపై దాడులు జరగకుండా ఉండాలంటే ప్రత్యేక పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేసులు త్వరగా పూర్తి చేయడానికి దోషులను కఠినంగా శిక్షించడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని సుజాత రామకృష్ణ గారు డిమాండ్ చేశారు అలాగే కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సూపర్ సిక్స్ లో భాగమైన మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని తల్లికి వందనం. మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళల పైన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని మహిళలను సమీకరించి మహిళలకు రావాల్సిన పథకాల పైన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ గిడ్డమ్మ పి శ్రావణి రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రేణుక నగర కార్యదర్శి వి భారతి నగర నాయకురాలు సి పావని మునెమ్మ మరి కొంతమంది మహిళలు పాల్గొనడం జరిగింది.ధ

# కంబాలపల్లెలో ఈనెల- 20, 21వ తేదీలలో మస్తాన్ వలి దర్గా ఉరుసు మహెూత్సవం

**:-షేక్.బాదుల్లా సాహెబ్ (ముజావర్).**





**పాములపాడు ఫిబ్రవరి-17 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, కంబాలపల్లె గ్రామంలో ఈనెల 20,21వ తేదీలలో మస్తాన్ వలి దర్గా ఉరుసు మహెూత్సవము జరుగుతుందని ముజావర్ షేక్. బాదుల్లా సాహెబ్, గ్రామ పెద్దలు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా మస్తాన్ వలి దర్గా ముజావర్ షేక్.బాదుల్లా సాహెబ్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన (గురువారం) గంధం మహెూత్సవము, 21వ తేదీన (శుక్రవారం) ఉరుసు మహెూత్సవము, ఇదే రోజు రాత్రి 10 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందన్నారు. 22వ తేదీ (శనివారము) ఉదయం 7 గంటలకు జియారత్ నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు,భక్త గ్రేసరులకు, సోదరి, సోదరీమణులందరికీ, గ్రామ పెద్దల కమిటీ కలిసి తీర్థ ప్రసాదములు ఇవ్వబడునన్నారు. ఇది 67వ గంధం నిషాన్ ఉరుసు మహెూత్సవానికి అందరికీ ఆహ్వానం అన్నారు. మరిన్ని వివరాలకు దర్గా ముజావర్ జనాబ్ షేక్.బాదుల్లా సాహెబ్ సెల్ నెంబర్-88 97 866053, 9573110291 లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చునన్నారు.

# మాది అభివృద్ధి చేసే ప్రభుత్వం

**- మంత్రి టి.జి. భరత్**

**- రూ.28.12 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ**

**-స్కాడ వ్యవస్థ నిర్వహణ కేంద్రం ప్రారంభం**

**-ట్రిపుల్ ఐటీకు తాగునీరు అందించే పంపింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన**



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్)** సమాజంలో మారుతున్న కాలానికనుగుణంగా అధునాతన సాంకేతిక సేవల వినియోగంతో, కష్టతరమైన సమస్యలను సైతం వేగవంతంగా పరిష్కరించవచ్చని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ అన్నారు. సోమవారం రూ. 28.12 కోట్లకు సంబంధించి కీలకమైన అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషాతో పాటు మేయర్ బి.వై రామయ్య, ఎమ్మెల్యే చరితరెడ్డి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబుతో కలిసి మంత్రి భూమిపూజ చేశారు. అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రం వద్ద రూ. 4.62 కోట్లతో నీటి వ్యవస్థ నిర్వహణకు సంబంధించి పర్యవేక్షక వ్యవస్థ, సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడ) ను, రూ. 1.5 కోట్లతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 3 శుభ్రత పనుల యంత్రాల వాహనాలు, 2 చెత్త సేకరణ ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించారు. అదేవిధంగా జగన్నాథ గట్టు మీదున్న ట్రిపుల్ ఐటీకి, కల్లూరు ప్రాంతంలో వివిధ ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు, వీకర్ సెక్షన్ కాలనీలోని పుచ్చలపల్లి సుందరయ్య పార్క్ వద్ద రూ. 22 కోట్లతో 12 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, సంపు, పంపింగ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలలుగా నగరంలో దశాబ్దాల నుండి ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కల్లూరు ప్రాంతంలో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి గత ప్రభుత్వంలో నామమాత్రపు జీవో జారీ చేశారని, బడ్జెట్ లేకుండా టెండర్ పిలిచేవారని విమర్శించారు. చిత్తశుద్ధితో నిజంగా కృషి చేసింటే ఈపాటికి పనులు పూర్తి అయ్యేవని, అయితే గత ప్రభుత్వంలో అది జరగలేదన్నారు. నగరానికి చుట్టూ నదులు ఉన్న నగర ప్రజలకు నీటి సమస్య తప్పలేదని, నూతన కాలనీల్లో నీటి సమస్య అధికంగా ఉందన్నారు. దీని పరిష్కారం కోసం పాణ్యం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారని, సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకుని, ఆర్థిక ఇబ్బందుల్లో సైతం రూ. 22 కోట్లు మంజూరు చేశారని, అందుకు ఎమ్మెల్యేకు, సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. స్కాడ వ్యవస్థ సైతం గత ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం చేశారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే దీనిని తాత్కాలిక వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అమలు చేస్తున్న విధంగా భవిష్యత్తులో దీనిని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల నీటి ప్రవాహం, నీరు ఎక్కడెక్కడికి ఎంత వెళ్తున్నాయి, ఔట్ ఫ్లో, ఇన్ ఫ్లో, పైపు లీకేజీ వంటి వివరాలను స్కాడ నిరంతర పర్యవేక్షణ వల్ల వెంటనే తెలుసుకోవచ్చని తెలిపారు. ఫలితంగా రోజువారీ తాగునీటి అవసరాలు, పరిష్కారాలు కనుకొవచ్చని, ఇవి మంచి సత్ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు నగర పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య పరిష్కారించే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని, కచ్చితంగా పరిష్కారిస్తామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ట్రిపుల్ ఐటీ డిఎం యూనివర్సిటీకి త్రాగునీటి సౌకర్యం కోసం రూ. 22 కోట్ల రూపాయల వ్యయంతో పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పనులకు అనుమతులు మాత్రమే మంజూరు చేశారని, నిధులు మాత్రం విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే దీనిని ప్రారంభించడం జరిగిందన్నారు. ఫలితంగా కల్లూరు వార్డులలో త్రాగునీటి సమస్యను నివారించవచ్చన్నారు. అదేవిధంగా స్కాడ ఏర్పాటు వల్ల తాగునీరు ట్యాంకులను ఏ ట్యాంకులకు నీరు అందుతుందనే వివరాలను తెలుసుకొని సరి చేసుకునే అవకాశం ఉందన్నారు. పనులు పూర్తి అయితే నీటి సమస్య తీరుతుందని, తరువాత ప్రతిరోజు త్రాగునీటిని సరఫరా చేసుకునే అవకాశం వస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించుకోవాలంటే గోరకల్లు రిజర్వాయర్ నుండి నీటిని సరఫరా చేసుకోవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేయబోతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలో ప్రజల ప్రాణ, మానాలకు రక్షణ కరువు

## పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి బడ్జెట్లో 10శాతం నిధులు కేటాయించాలి-కె రామకృష్ణ




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17(రిపబ్లిక్ న్యూస్) బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజల ప్రాణ, మానాలకు రక్షణ కరువు అయిందని, రాష్ట్ర బడ్జెట్లో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయాడానికి మొత్తం బడ్జెట్లో 10శాతం నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. సోమవారం సీఆర్ భవన్లో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాటలో సుమారు 18 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయాలపాలైనారన్నారు. కుంభమేళలో ఇప్పటి వరకు 30 మంది మృతి చెందినట్లు అధికారులు ప్రకటించినట్లు తెలిపారు. ప్రమాదాలు జరిగినపుడు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, 144 సం ఒకసారి వస్తుందని కుంభమేళపై కేంద్రము, ఇటు ఆ రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రమాదాలు జరిగినపుడు ప్రభుత్వం సహాయకచర్యలు చేపట్టడం లాంటి చర్యలు తీసుకోకపోవడం గతంలో ఎన్నడూ లేదన్నారు. అమెరికా అక్రమ చొరబాటు దారులంటూ మనదేశానికి చెందిన చాలా మందిని సైనిక విమానాల్లో కాళ్ళకు, చేతికి బేడీలు వేసి విమానాల్లో కుక్కి తరలించడం దారుణమన్నారు. పారిపోవడానికి వీలులేని విమానాల్లో బేడీలు వేయవలసిన అవసరమేమిటని ప్రశ్నించారు. మోడీ- ట్రంప్ మాట్లాడారని ప్రచారం చేస్తున్న పాలకులు ఇటువంటి సంఘటనలపై మోడీ ఎందుకు ట్రంప్ ను ప్రశ్నించలేదన్నారు. బీజేపీ పాలనలో ప్రజల మానాలకు, ప్రాణాలకు విలువ లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నరేంద్రమోడీ ఎవరికి కోసం పనిచేస్తున్నారన్నారు. ఆదాని, అంబాని కోసం పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. ఆదానిని కేసు నుండి బయట పడవేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం, నరేంద్రమోడీ సిగ్గుపడాలని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ ప్రభుత్వం నిసిగ్గుగా, నిర్లజ్జగా పనిచేయలేదన్నారు. రాష్ట్రంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు హెడ్ అఫీసును కడప నుండి అమరావతికి మార్చాలని నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. విశాఖలో ఉన్న క్రిష్ణా బోర్డులను వెంటనే కర్నూలుకు మార్చాలని కోరారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామంటే కోర్టులో పిల్ వేయడం దారుణమన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలోని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తిచేయాలని, బడ్జెట్లో 10శాతం ప్రాజెక్టులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సీఎం, ఆర్థిక మంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రిని కలిసి కోరామని, మరోసారి కలిసి కోరతామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, ఎన్ లెనిన్ బాబు జిల్లా సహాయకార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ప్రజానాట్యమ జిల్లా కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.



# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండండి

## -సుఖశాంతులతో జీవించండి

**:-కే.సురేష్ బాబు(పాములపాడు ఎస్ఐ).**



పాములపాడు ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్):-పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో సంధ్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, డి.ఎస్.పి-ఆర్.రామాంజి నాయక్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజలు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని-అందరూ సుఖశాంతులతో జీవించాలని ఎస్సై-కే.సురేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా పాములపాడు ఎస్ఐ- కే.సురేష్ బాబు మాట్లాడుతూ మహిళలపై, బాలికలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న నేరాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, సైబర్ నేరాల్లో మోసాల నుండి జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు బిగించుకోవాలని కోరారు. మహిళలు, బాలికలు, చిన్నపిల్లలు, ప్రమాదంలో ఉన్నప్పుడు, రక్షణ కొరకు డయల్ 100, 112 నెంబర్లకు ఫోన్ చేసి అడ్రస్ చెబితే పోలీసు వాళ్ళు కాపాడుతారని అన్నారు. ఈ విధంగా అన్ని కాల్ సెంటర్ ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణ, పోలీస్ కానిస్టేబుల్, తదితర పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పత్తికొండలో కన్నుల పండువగా వీరబ్రహ్మేంద్రస్వామి

**రథోత్సవం లో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు, ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యామ్ కుమార్**





**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 ( రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా పత్తికొండ మాద్వరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రథోత్సవం కన్నుల పండువగా సాగింది.. కార్యక్రమంలో ఎం.పి బస్తిపాటి నాగరాజు, ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి రథానికి ఎం.పి, ఎం.ఎల్.ఏలు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి రథాన్ని లాగారు. టీడీపీ కార్యాలయం నుంచి తేరు బజార్ లోని స్వామి వారి రథం వరకు ర్యాలీ నిర్వహించారు.. ఈ ర్యాలీలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# ఈనెల 28న రోజా దర్గా ఉరుసు



**కర్నూ లు ప్రతినిధి ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు లోని రోజా వీధిలో ఉన్న బాబా హజ్రత్ సయ్యద్ షా మియ్య సాహేబ్ ఖాద్రి 535వ ఉరుసు మహెూత్సవం విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి ఖాద్రీ కోరారు. ఈనెల 28వ తేదీ గంధం, మార్చి 1వ తేదీ ఉరుసు, 2వ తేదీ జియారత్ ఉంటుందని ఆయన తెలిపారు. ఉరుసు కు సంబంధించిన గోడ పత్రులను దర్గా పెద్దలు పీఠాధిపతితో కలిసి విడుదల చేశారు. ఈ ఉరుసు కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక నుంచి భక్తులు హిందూ ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసి మెలిసి పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పీఠాధిపతి తెలిపారు. ఉరుసు సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో రోజా దర్గా పెద్దలు పాల్గొన్నారు

# పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కొరకు విద్యార్థులు ఆధార్ లింక్ చేసుకోవాలి

**కె. తులసీదేవి. సంయుక్త సంచాలకులు -సాంఘిక సంక్షేమ శాఖ, కర్నూలు జిల్లా.**

కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్) 2024-25వ విద్యాసంవత్సరమునకు కళాశాలలో చదువుచున్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ (RTF/MTF) అర్హులైన SC- విద్యార్థుల యొక్క బ్యాంక్ అకౌంటుకు ఆధార్ లింకు లేకపోవటం వలన కర్నూలు జిల్లాలో SC - (263) విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ (RTF/MTF) విడుదలకు పెండింగ్ లో ఉన్నది. SC - విద్యార్థులు మీ యొక్క బ్యాంక్ అకౌంటుకు NPCI ని లింకు చేయని యెడల మీ దగ్గరలో ఉన్న పోస్టాఫీస్ నందు పోస్టల్ అకౌంటును ఓపెన్ చేసి ఆధార్ లింక్ చేసిన, మీకు ఫీజు-రీయింబర్స్మెంట్ విడుదల చేయబడును.

# డ్రంకెన్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్ లో పట్టుబడిన వారికి జరిమానా.



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కర్నూలు మూడవ పట్టణ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు . పట్టుబడిన మొత్తం 16 మంది పై కేసులు నమోదు చేశారు. కర్నూలు %జేజీవీ% కోర్టులో హాజరు పరచారు. వీరందరికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 6 మంది కి ఒక్కొక్కరి పై రూ. 3 వేల చొప్పున జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ లో పట్టుబడ్డ 10 మంది కి ఒక్కొక్కరి పై రూ. 1000/- జరిమానా విధించారు.

# మాజీ జెడ్పి ఛైర్మన్ నూతన గృహ ప్రవేశం పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 17 రిపబ్లిక్ న్యూస్** గద్వాలలో మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ సరిత నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. సందర్భంగా ఆయన సరిత తిరుపతయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం వారితో కలిసి ఎం.పి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక కురువ సంఘం నాయకులు ఎం.పి నాగరాజు ను కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు...

## మహానంది లో పెనుగొండ పీఠాధిపతి పూజలు



మహానంది, ఫిబ్రవరి17, (రిపబ్లిక్ న్యూస్) : మహానంది పుణ్యక్షేత్రంలో పెనుగొండ పీఠాధిపతి శ్రీ కైలాసం గురూజీ పెనుగొండ స్వామి పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయన కు టెంపుల్ ఏఈఓ మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు అభిషేకార్చనలు నిర్వహించారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామి, అమ్మ వారి ప్రసాదాలను అందజేశారు.

## పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 64 ఫిర్యాదులు

### విచారణ జరిపి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

### పి.జి.ఆర్.ఎస్ ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి







నంద్యాల క్రైం, ఫిబ్రవరి 17, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొని ఫిర్యాదిదారుల నుంచి 64 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునఃరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించండి

### - నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు - ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 14 వినతులు

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి17(రిపబ్లిక్ న్యూస్) నగరంలో పలు సమస్యలు దృష్టికి వచ్చినప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి 14 వినతుల రాగ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.




### వచ్చిన విన్నపాల్లో కొన్ని..

1. నగరపాలక పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న 200 మంది తాత్కాలిక కార్మికుల వేతనాలు 15 వేలకు పెంచాలని, బకాయిలు వెంటనే చెల్లించాలని, పని భారం ఎక్కువగా ఉన్నందున కార్మికుల సంఖ్య 400కు పెంచాలని, పిఎఫ్, ఈయస్ఐ సక్రమంగా జమ చేయాలని కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వి. నారాయణ నేతృత్వంలో కార్మికులు వినతిపత్రం సమర్పించారు. 2. వెంకటరమణ కాలనీ 2వ లైన్‌లో పూడికతీత పనులు చేపట్టాలని, ఖాళీ స్థలంలో చెత్తాచెదారం తొలగించాలని స్థానికులు వై.రాజేంద్ర, బి.వీరేంద్ర కుమార్ విన్నవించారు. 3. బిర్లా కాంపౌండ్‌లోని విష్ణు అపార్ట్మెంట్ నందు కోతుల బెడద ఎక్కువ ఉందని స్థానికులు సి.మంజుల, ప్రకాష్ బాబు తదితరులు విన్నమించారు.

4. ల్యాండ్ మార్క్ అవెన్యూ వెంచర్ నందు పైప్‌లైన్ ఉంది గానీ, నీటి సరఫరా లేదని, సరఫరాకు చర్యలు తీసుకోవాలని స్థానికులు మధు, అశోక్, తదితరులు కోరారు. 15. 19 వార్డు మారుతి నగర్ జ్యూడిషియల్ ఎంప్లాయీస్ కాలనీలో రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు హబీబున్నీసా, మహబూబ్ సాహెబ్ విన్నవించారు.

6. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ 217/1, 217/3 సర్వే భూముల్లో ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చిందని, అందులో తాము ఇళ్లను సైతం నిర్మించుకుని 15 సంవత్సరాలుగా 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అయితే ఎలాంటి మౌలిక వసతులు లేవని, తమకు తాగునీటి సౌకర్యం, రహదారులు, మురుగు కాలువలు, ప్రాథమిక పాఠశాలల, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని స్థానికులు శారద, శ్రీదేవి, మంజుల తదితరులు కోరారు. 7. విఠల్ నగర్ నందు పైపులైన్ లీకేజీకి



మరమ్మతులు చేపట్టాలని, కాలనీ మురుగు కాలువను ప్రధాన మురుగుకలోకి అనుసంధానం చేయాలని స్థానికులు సి. కేదార్నాథ్ విన్నవించారు.

8. లేపాక్షి నగర్ నందు మురుగు బయటకు వెళ్లేందుకు ఆస్కారం లేనందున, తమ కాలనీలోని మురుగు కాలువను ఎఫ్‌సిఐ కాలనీ 2 వరకు పొడిగించాలని స్థానికులు రామన్నాయుడు, శ్రీనివాసులు తదితరులు కోరారు.

# పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం

### ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతం భారత్‌దే - మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తే దూసుకెళ్లడం ఖాయం



అమరావతి, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:

నిజామబాద్ కేంద్రంగా పసుపు బోర్డుల ఏర్పాటైనందున ఇక పసుపును అంతర్జాతీయంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాల్సి ఉంది. ఇందుకు బోర్డు కార్యాచరణ కు దిగాలి. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు విరివిగా పండుతుంది. ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు పండుతుంది. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషియాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా

రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచుకోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది. గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడింది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతంనకు పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి అవుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్ల విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇకపోతే పసుపుబోర్డుకు ముందు స్పైసెస్ బోర్డు అన్నారు. నిజానికి దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు. పసుపు కూడా స్పైసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్రాధాన్యం ఉండేది కాదు. కాబట్టి ప్రత్యేక బోర్డు సాధనకు 2019 లోక్ సభ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించి, పసుపు రైతుల గళం ఢిల్లీలో వినిపించాలనుకున్నారు. 2020లో కేంద్రం నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ 'ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్'ని అమలుపరుస్తూ పసుపు సాగుకు మౌలిక వసతులు కల్పిస్తూ ఎగుమతులకు పెంపొందించడానికి దోహదపడింది. కానీ, పసుపు రైతులు ప్రత్యేక బోర్డు కావాలని పట్టుబట్టారు. రైతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలమూరు ప్రజాగర్జన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ సందర్భంగా నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రారంభోత్సవం చేశారు. ఇది ఓ విజయమైతే...రైతులు పంటలను పండించి, ఆదాయం పొందితే అంతకుమించిన విజయం ఉండదు.




## 'గ్రోక్3'ని మించింది ఈ భూమ్మీద లేదు: ఎలాన్ మస్క్

, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:

రానున్న కాలంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)దే హవా అని టెక్ నిపుణులు చెబుతుండడం తెలిసిందే. ఇప్పటికే చాట్ జీపీటీ, గూగుల్ జెమిని, చైనా డీప్ సీక్, మెటా ఎల్ఎల్ఏఎంఏ వంటి ఏఐ మోడళ్లు రంగంలో ఉన్నాయి. టెక్ మొఘల్ ఎలాన్ మస్క్ కు చెందిన ఎక్స్ఏఐకూడా ఈ రేసులో ఉంది. ఇప్పటికే ఎక్స్ఏఐ గ్రోక్ ఏఐ మోడల్ ను తీసుకువచ్చింది. గ్రోక్ ను 'ఎక్స్' సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ పై అందుబాటులో ఉంచారు. తాజాగా, మరింత అభివృద్ధి చేసిన గ్రోక్3ని తీసుకువస్తున్నారు. దీనిపై ఎలాన్ మస్క్ స్పందించారు. గ్రోక్3 అంతటి తెలివైన ఏఐ చాట్ బాట్ భూమ్మీద మరొకటి లేదని అన్నారు. ఇది మంగళవారం ఉదయం 9.30 నిమిషాల నుంచి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కాగా, గ్రోక్3లో టెక్ట్స్ టు వీడియో ఫీచర్ కూడా ఉంటుందని తెలుస్తోంది. గ్రోక్3 రాక నేపథ్యంలో ఏఐ రేసు మరింత ఆసక్తికరంగా మారనుంది.

# హిందుసమాజం సమైక్యత ప్రధానం

### అది దేశంలో 'బాధ్యతాయుత' సమాజం -భిన్నత్వంలోనే ఐక్యత ఉందని విశ్వసిస్తుంది ఆర్ఎస్ఎస్ చీఫ్ భాగవత్



,, ఫిబ్రవరి 17రిపబ్లిక్ న్యూస్:

బర్ధమాన్ (పశ్చిమ బెంగాల్) : హిందు సమాజాన్ని ఏకం చేయడం ప్రధానమని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ ఆదివారం ఉద్ఘాటించారు. అది దేశంలో 'బాధ్యతాయుత' సమాజం అని, భిన్నత్వంలోనే ఐక్యత ఉందని అది విశ్వసిస్తుందని భాగవత్ చెప్పారు. బర్ధమాన్‌లో ఎస్ఎఐ మైదానంలో ఒక ఆర్ఎస్ఎస్ కార్యక్రమం (ర్యాలీ)లో భాగవత్ ప్రసంగిస్తూ, 'మేము హిందు సమాజంపైనే ఎందుకు దృష్టి కేంద్రీకరిస్తుంటామని జనం తరచు అడుగుతుంటారు. దేశంలో బాధ్యతాయుత సమాజం హిందు సమాజమేనన్నది నా సమాధానం' అని చెప్పారు. 'ఇది ప్రత్యేక కార్యక్రమం ఏమీ కాదు. సంఘ్ గురించి తెలియనివారు అది ఏమి కోరుకుంటున్నదని ఆశ్చర్యపోతుంటారు. నేను సమాధానం చెప్పవలసి వస్తే హిందు సమాజం దేశంలో బాధ్యతాయుత సమాజం కనుక దానిని సంఘటితం చేయాలని సంఘ్ కోరుకుంటున్నదని చెబుతాను' అని భాగవత్ పేర్కొన్నారు. ప్రపంచం భిన్నత్వాన్ని అంగీకరించవలసిన ప్రాముఖ్యత గురించి ఆయన నొక్కిచెప్పారు. 'భారత్ కేవలం భౌగోళికం కాదు. భారత్‌కు ఒక ప్రకృతి ఉంది. ఈ విలువలతో జీవించలేనివారు ప్రత్యేక దేశాన్ని సృష్టించారు. కానీ, సహజంగా ఉండిపోయిన వారు భారత్ సారాన్ని అనుసరించారు. ఏమిటి ఈ సారం? అది హిందు సమాజం, ప్రపంచం భిన్నత్వాన్ని అంగీకరించడం ద్వారా మనుగడ సాగిస్తుంది. మనం 'భిన్నత్వంలో ఏకత్వం' అని అంటాం, కాని భిన్నత్వమే ఏకత్వం అన్నది హిందు సమాజం అవగాహన' అని ఆర్ఎస్ఎస్ చీఫ్ వివరించారు. భారత్‌లో చక్రవర్తులు, మహారాజులను ఎవ్వరూ గుర్తుంచుకోరు, కానీ తన తండ్రి మాట చెల్లించేందుకు 14 ఏళ్లు వనవాసం చేసిన రాజును గుర్తుంచుకుంటారు.(శ్రీరాముని ఉద్దేశించి, సింహాసనంపై తన సోదరుని పాదుకలను ఉంచిన, ఆయన తిరిగి రాగానే రాజ్యాన్ని అప్పగించిన వ్యక్తి గురించే ఆ ప్రస్తావన) అని భాగవత్ చెప్పారు. 'ఈ లక్షణాలు భారత్‌ను నిర్వచిస్తుంటాయి. ఈ విలువలను పాటించేవారు హిందువులు, వారు సమస్త దేశం విభిన్నతను సమైక్యంగా ఉంచుతారు. ఇతరులకు నొప్పి కలిగించే పనులను చేయం. పాలకులు, మహోన్నతులు తమ పని చేసుకుపోతుంటారు, కానీ దేశ సేవ కోసం సమాజం ముందుకు రావాలి' అని ఆయన అన్నారు. బెంగాల్ పోలీసులు మొదట అనుమతి నిరాకరించిన తరువాత కలకత్తా హైకోర్టు ఆమోదించిన మీదట ఈ ర్యాలీ నిర్వహించారు.

# పూజా కార్యక్రమాలతో సుధీర్ బాబు 'జటాధర' ప్రారంభం




నవ దళపతి సుధీర్ బాబు హీరోగా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న చిత్రం జటాధర. సూపర్ నేచరల్ మైథలాజికల్ జానర్లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం నేడు హైదరాబాదులో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా నిర్మాతలుగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. జటాధర ప్రారంభోత్సవానికి దర్శకుడు హరీష్ శంకర్, మైత్రీ మూవీ మేకర్స్ రవిశంకర్, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు మోహన ఇంద్రగంటి, సూపర్ స్టార్ మహేశ్ బాబు వదిన శిల్పా శిరోద్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తం షాట్ కు హరీశ్ శంకర్ క్లాప్ కొట్టారు.జటాధర సినిమా కథ అనంత పద్మనాభ స్వామి ఆలయం చుట్టూ తిరుగుతుంది. అక్కడి సంపద, దాని చుట్టూ అల్లుకున్న వివాదాలు, నేపథ్యం, చరిత్ర ఇలా అనేక అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు. అక్కడి నిధిని మాత్రమే కాకుండా ఆలయ చరిత్ర, పురాణా కథల్ని కూడా చూపించబోతోన్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు కారెక్టర్ చాలా భిన్నంగా ఉండబోతోంది. 'జటాధర' యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్టైనర్గా ఆడియెన్స్ ముందుకు రానుంది. థ్రిల్లింగ్, మిస్టరీ అంశాలతో 'జటాధరా'ను ఉత్కంఠభరితంగా ఉండేలా తెరకెక్కిస్తున్నారు. 'జటాధర'లో నిధి కోసం పోరాటం జరుగుతుంది.. కానీ పోరాడాలంటే కొన్ని శాపాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆ పోరాటం ఏంటి? ఈ శాపం ఏంటి? అని తెలియాలంటే ఇంకొన్ని నెలలు వేచి చూడాల్సిందే.

# ఓటీటీలో అకట్టుకున్న అమలాపాల్ టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు




అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్గా కనిపించింది. 2022 డిసెంబర్లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంకరమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడింది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.

# తొలి దర్శకత్వంలోనే 100 కోట్ల గ్రాస్ చేసిన డైరెక్టర్



ఇవాళ సినిమాలు సాధించిన కలెక్షన్స్తోనే వాటి సక్సెస్ రేట్ను బేరీజు వేస్తున్నారు. నంబర్ ఆఫ్ డేస్తో సంబంధం లేకుండా ఆడినన్ని రోజులు ఎంత గ్రాస్ వచ్చిందో చెబుతూ, వాటినే పోస్టర్స్ గా వేసి సినిమా సక్సెస్ కు గీటురాయిగా చెప్పుకుంటున్నారు. శనివారం దర్శకుడు బుచ్చిబాబు సానా బర్త్ డే. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడిగా చిత్రసీమలోకి అడుగుపెట్టిన సానా బుచ్చిబాబు 2021లో 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. దీనిని సుకుమార్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవి శంకర్ నిర్మించారు. తెలుగులో తొలి చిత్రంతోనే వంద కోట్ల గ్రాస్ను కలెక్ట్ చేసిన దర్శకుడిగా బుచ్చిబాబు సానా రికార్డ్ సృష్టించారు. సానా బుచ్చిబాబు తెరకెక్కించిన 'ఉప్పెన' చిత్రంతో హీరోగా చిరంజీవి మేనల్లుడు వైష్ణవ్ తేజ్, హీరోయిన్ గా కృతీశెట్టి తెలుగు తెరకు పరిచయం అయ్యారు. తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి హీరోయిన్ తండ్రిగా కీలక పాత్రను చేశారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు. తొలి చిత్రంతోనే గ్రాండ్ విక్టరీని వైష్ణవ్ తేజ్, కృతిశెట్టి, సానా బుచ్చిబాబు అందుకున్నారు. అంతేకాదు... ఈ సినిమా ఆ యేడాది ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపికైంది. ఆ సినిమా తర్వాత ఇటు వైష్ణవ్ తేజ్, అటు కృతి శెట్టి పలు చిత్రాలలో నటించారు. అయితే వీరిద్దరికీ 'ఉప్పెన' తరహా సక్సెస్ మళ్ళీ ఇంతవరకూ దక్కలేదు. 'ఉప్పెన' గ్రాండ్ విక్టరీ తర్వాత ఎన్టీఆర్తో సానా బుచ్చిబాబు సినిమా ఉంటుందంటూ అప్పట్లో వార్తలు వచ్చాయి. అతనితో పలువురు స్టార్ హీరోలు సైతం సినిమాలు చేయడానికి ఆసక్తి చూపించారని అనుకున్నారు. అయితే సానా బుచ్చిబాబు మాత్రం రామ్ చరణ్తో మూవీ చేయడానికి సిద్ధమయ్యారు. ఆ రకంగా ఇప్పుడు రామ్ చరణ్ 16వ చిత్రాన్ని సానా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు.

# పెద్దలమాట చద్దిమూట అంటున్న కంగనా రనౌత్



'పెద్దల మాట చద్ది మూట' అనే విషయం ఇప్పుడు తనకు అర్థం అయిందని బాలీవుడ్ ఫైర్బ్రాండ్ కంగనా రనౌత్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. అంతే కాదు తాజాగా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. హిమాచల్లోని మనాలిలో కేఫ్ను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది. ఈ కేఫ్ కేవలం భోజనం చేసే ఒక ప్రదేశం కాదు.. నా తల్లి వంట గది సువాసనలకు నిలయం" అని రాశారు. ఈ సందర్భంగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనాన్ని, తన మాతృమూర్తి చెప్పిన మాటల్ని గుర్తు చేసుకున్నారు. 'ఒక మహిళగా ఇంటి పనులకు ఎక్కువ సమయం కేటాయించాలని అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. ఊరగాయ, నెయ్యి తయారు చేయడం, కూరగాయలు ఎలా పండించాలో నేర్చుకోమని చెప్పేది. ఆ మాటల్ని పట్టించుకునే దాన్ని కాదు. అమ్మ తెలివితక్కువతనం తో చెబుతుంది అనుకునేదాన్ని. అవి నేర్చుకోవడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదనుకున్నాను. దేశంలోనే చిన్న వయసులో ధనవంతురాలైన మహిళల్లో నేను ఒకదాన్ని అని అనుకునేదాన్ని. కానీ, ఆమె మాటలకు అర్థం ఏంటో ఇప్పుడు అర్థమైంది. నేను కేఫ్ ప్రారంభించాను. మా అమ్మ ఈరోజు ఎంతో సంతోషంగా ఉంది. నేను పరిణతి చెందానని, తెలివైనదాన్ని అయ్యానని అమ్మ భావిస్తోంది. పెద్దల మాట చద్ది మూట.. వారు చెప్పింది వినాలి, పాటించాలి అని ఇప్పుడు అర్థమైంది" అని కంగనా అన్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా కంగనా ఈ బిజినెస్కు శ్రీకారం చుట్టారు.

## మురుగదాస్-శివకార్తికేయన్ 'మదరాసి'




ఇటీవల 'అమరన్' సినిమాతో తమిళ హీరో శివకార్తికేయన్ భారీ హిట్ ను తన ఖాతాలో వేసుకున్నారు. సాయిపల్లవి కథానాయికగా నటించిన ఈ మూవీ విడుదలైన అన్ని భాషల్లో హిట్ గా నిలిచింది. ఈ విజయంతో జోరు మీదున్న శివకార్తికేయన్.. దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తో కొత్త ప్రాజెక్టును ప్రకటించారు. 'ఎస్కే 23' వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా మేకర్స్ ఓ పవర్ఫుల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈరోజు శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా ఈ గ్లింప్స్ ను విడుదల చేసి, సినిమా టైటిల్ ను కూడా ప్రకటించారు. లక్ష్మీ మూవీస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'మదరాసి' అనే పవర్ఫుల్ టైటిల్ ను పెట్టారు మేకర్స్. తాజాగా రిలీజైన గ్లింప్స్ లో శివకార్తికేయన్ మునుపెన్నడూ చూడని భయంకరమైన కొత్త లుక్ లో కనిపించారు. సినిమాటోగ్రాఫర్ సుదీప్ ఎలామోన్ అద్భుతమైన విజువల్స్ యాక్షన్ ఎలివేట్ చేయగా, అనిరుధ్ రవిచంద్రన్ బీజీఎం దాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది.

# ఓటీటీలోకి డాకు మహరాజ్..



బాలయ్య బాబు కొత్త సినిమా 'డాకు మహరాజ్' ఓటీటీలోకి వచ్చేస్తోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్ ఫ్లిక్స్ లో ఈ నెల 21 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈమేరకు నెట్ ఫ్లిక్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. నందమూరి బాలకృష్ణ - బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన 'డాకు మహరాజ్' జనవరి 12న థియేటర్లలో విడుదలైంది. రికార్డు కలెక్షన్లతో తొలి ఆట నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాతో బాలయ్య బాబు వరుసగా నాలుగో విజయాన్ని అందుకున్నారు. కాగా, సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు అత్యంత భారీ బడ్జెట్తో ఈ సినిమాను నిర్మించారు.ఇందులో బాలకృష్ణ సరసన ప్రగ్యా జైస్వాల్ నటించగా.. శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి, ఊర్వశి రౌతేలా, బాబీ డియోల్లు కీలక పాత్రలు పోషించారు. కాగా ఈ సినిమాకు తమన్ మ్యూజిక్ అందించారు. మరోవైపు, బాలయ్య బాబు ప్రస్తుతం 'అఖండ-2' సినిమా షూటింగ్ లో బిజీబిజీగా గడుపుతున్నారు. అఖండకు సీక్వెల్ గా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఇందులో సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది.

# తెలుగు హీరోయిన్లను ప్రోత్సహించకూడదని అనుకున్నాం : నిర్మాత ఎస్కేఎన్



తెలుగు హీరోయిన్లను ఉద్దేశించి నిర్మాత ఎస్కేఎన్ (శ్రీనివాస కుమార్ నాయుడు) చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తాము తెలుగు రాని హీరోయిన్ లను అభిమానిస్తామని... ఎందుకంటే తెలుగు వచ్చిన అమ్మాయిలను ప్రోత్సహిస్తే ఏమవుతుందో ఈమధ్యనే తమకు అర్థమయిందని ఆయన అన్నారు. ఇక నుంచి తెలుగు అమ్మాయిలను ప్రోత్సహించకూడదని తాను, డైరెక్టర్ సాయిరాజేశ్ నిర్ణయించుకున్నామని చెప్పారు. 'రిటర్న్ ఆఫ్ డ్రాగన్' సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ కు ఎస్కేఎన్ గెస్ట్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య గురించే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని చెప్పుకుంటున్నారు. వైష్ణవిని 'బేబీ' సినిమాతో హీరోయిన్ గా ఎస్కేఎన్ పరిచయం చేశారు. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న వైష్ణవి... ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ, ఆనంద్ దేవరకొండల సినిమాల్లో నటిస్తోంది. తమ బ్యానర్ లో ఆమెకు ఎస్కేఎన్ మరో సినిమాను ఆఫర్ చేస్తే... ఆమె అంగీకరించలేదట. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారనే టాక్ నడుస్తోంది. ఆయన వ్యాఖ్యలను కొందరు నెటిజెన్లు తప్పుబడుతున్నారు. తెలుగు హీరోయిన్లు ఎదుగుతున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అంటున్నారు.

# వైజాగ్ లో కింగ్ డమ్ !



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో పాన్ ఇండియాలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇటీవల 'కింగ్ డమ్' అనే టైటిల్ ప్రకటనతోనే అంచనాలు ఒక్కసారిగా తారా స్థాయికి చేరాయి. అప్పటి వరకూ సినిమాపై పెద్దగా బజ్ లేదు టీజర్, టైటిల్ రిలీజ్ తో ఇద్దరు భారీ ఎత్తునే ప్లాన్ చేసారి తెలిపోయింది. 'కింగ్ డమ్' టీజర్ సోషల్ మీడియాని షేక్ చేసింది. వెండి తెరపై మరో సరికొత్త విజయ్ ని ప్రజెంట్ చేస్తున్నాడని అర్థమవుతుంది. టీజర్ లో కొన్ని సినిమాల కలగలిపినట్లు అనిపించినా బజ్ మాత్రం ఎక్కడా తగ్గలేదు. టీజర్ కి నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. అక్కడే కింగ్ డమ్ సక్సెస్ కనిపిస్తుంది. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తయింది. ఈ నేపథ్యంలో తదుపరి షెడ్యూల్ విశాఖపట్టణంలో ప్లాన్ చేస్తున్నారు.విశాఖ సహా సమీప ప్రాంతాల ఎగ్జోటిక్ లొకేషన్లలో ఈ షెడ్యూల్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇది క్లైమాక్స్ షెడ్యూల్ అని సమాచారం. దాదాపు 20 రోజుల పాటు వైజాగ్ లోనే నిరవధికంగా షూటింగ్ నిర్వహిస్తారని తెలిసింది. యాక్షన్ సన్నివేశాలతో పాటు కీలక సీక్వెన్స్ మరికొన్ని విశాఖలో చిత్రీకరించనున్నారుట. ఇప్పటికే విజయ్ దేవరకొండ వైజాగ్ చేరుకున్నట్లు సమాచారం. వచ్చే వారం నుంచి షెడ్యూల్ మొదలవుతుందని అంటున్నారు .దీనికి సంబంధించి అధికారికంగా విషయం వెల్లడికావాల్సింది. ఇప్పటికే 75 శాతం షూటింగ్ పూర్తయిందంటున్నారు. విశాఖ షెడ్యూల్ తో దాదాపు ముగింపు దశలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ సినిమాకి సంబంధించి గౌతమ్ అండ్ కో పెద్దగా అప్ డేట్స్ ఏమీ అందించని సంగతి తెలిసిందే. మొదటి భాగం %-%కింగ్ డమ్%-% మేలో రిలీజ్ అవుతుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రీఓపెన్ అయిన ప్రజా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

## పిజిఆర్ఎస్ కు 187 దరఖాస్తులు. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17, రిపబ్లిక్ న్యూస్ :-** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో నిర్ణీత కాల వ్యవధిలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. 67 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వెంటనే క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు సరైన రీతిలో పరిష్కార మార్గాలు చూపాలని సంబంధిత ఆర్డీఓలు, సర్వే అధికారులు, జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు రీఓపెన్ కాకుండా సంబంధిత అధికారులు ప్రజా సమస్యలను నిర్ణీత వ్యవధిలోపు పరిష్కరించి తప్పనిసరిగా అర్జీదారునికి పరిష్కార నివేదికను అందజేసి అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. జిల్లాలో ఇంకా 7,644




దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని పెండింగ్లో ఉన్నాయని వీటన్నింటిని బియాండ్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ దరఖాస్తుల తో పాటు రెవెన్యూ సదస్సులు, రీసర్వేకు సంబంధించిన దరఖాస్తులు కూడ అధికంగా పెండింగ్ లో ఉన్నాయని వీటన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలు, తాసిల్దార్లను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు.**

1) నంద్యాల పట్టణంలోని కోట వీధికి చెందిన గోవిందమ్మ తనకు తల్లితండ్రులు లేరని తన తమ్ముడి ఆరోగ్యంతో పాటు తన ఆరోగ్య పరిస్థితి సరిగా లేని కారణంగా పెళ్లి చేసుకోలేదని ఎలాంటి జీవనాధారం లేని తనకు ఒంటరి మహిళా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు2) నంద్యాల పట్టణానికి చెందిన షాహిన తన భర్త అనారోగ్య కారణంగా వర్ణించి ఉన్నారని తనకు ఇద్దరు పిల్లల సంతానం ఉందని బాడుగ ఇంట్లో జీవనం సాగిస్తున్న తనకు మంజూరు చేస్తున్న వితంతువు పెన్షన్ తో జీవనం కొనసాగిస్తున్నానని తనకు సొంత ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు3) నంద్యాల జిల్లా మిడ్తురూ మండలం చెరకుచెర్ల గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలకు 20 వ నెంబరు డీలరు చౌకదుకాణంలో అవసరమైన రేషన్ బియ్యం దాదాపు 2 సంవత్సరాల నుండి పంపిణీ చేయడం లేదని మాకు రావాల్సిన రేషన్ బియ్యం ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17, రిపబ్లిక్ న్యూస్ :-**స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలనకు పి-4 (ప్రభుత్వ- ప్రైవేటు- ప్రజల భాగస్వామ్య) విధానంతో నియోజకవర్గ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి నియోజకవర్గ, మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ లో భాగంగా నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామన్నారు. జీరో పావర్టీ, ఉద్యోగాల సృష్టి, నైపుణ్యత పెంపు, రైతు సాధికారత, త్రాగునీటి రక్షణ, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, స్వచ్ఛ ఏపీ, మానవ వనరుల వినియోగం, శక్తి వనరుల నిర్వహణ, సాంకేతిక జ్ఞానం పెంపు తదితర పది సూత్రాల అనుసంధానంతో నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. పి-4 విధానంపై ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని మండల తాసిల్దారులను, ఎంపీడీవో లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వేణుగోపాల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికపై వివరించారు.

# సర్వేలు పకడ్బందీగా నిర్వహించండి

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17, రిపబ్లిక్ న్యూస్:-** స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఎంపీడీవోలు, ఈఓఆర్ డిలు, మండల స్పెషల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం అమలుపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన తీసుకొచ్చి పారిశుధ్యం పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నంద్యాల పట్టణంలోని రైతు నగరం, చాపిరేవుల, బొమ్మలసత్రం, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ తదితర



ప్రాంతాల్లో సుందరీ కరణ పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నంద్యాల నుండి గిద్దలూరు వెళ్లే రోడ్డులోని ఖాళీప్రదేశాలన్నీ పారిశుద్ధ్యంతో నిండి ఉన్నాయని తొలగింపుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల అధికారులను ఆదేశించారు. మండలాల్లో రోడ్లపైనే చెత్త వెయ్యకుండా అన్ని దుకాణాల వద్ద తడి చెత్త-పొడి చెత్త వేరువేరుగా వేసేలా డస్ట్ బిన్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. డస్ట్ బిన్లు ఏర్పాటు చేయకపోతే సంబంధిత దుకాణాలకు అపరాధ రుసుం వేయాలన్నారు. కలెక్టరేట్లో ప్లాస్టిక్ రహిత కార్యాలయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు.

గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేలు అధ్వానరీతిలో ఉన్నాయని పకడ్బందీ సర్వేల గణనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో 20,500 గృహాలకు హౌస్ హెోల్డ్ జియో టాగింగ్ పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్, బేతంచెర్ల మున్సిపాలిటీలో అధికంగా పెండింగ్లో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల మ్యాపింగ్ కి సంబంధించి 492 మంది ఉద్యోగుల మిస్సింగ్ డేటా పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించి 30,000 యూనిట్లు పెండింగ్లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటీకరణ పూర్తి చేయించాలన్నారు. సచివాలయ సిబ్బంది పనివేళల ఇన్/అవుట్ హాజరులో తేడాలు న్నాయని ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సచివాలయ సిబ్బంది హాజరుతో పాటు నిర్దేశించిన సర్వేలు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేల ఆధారంగానే పాలసీ విధానాలను రూపొందించాల్సి ఉంటుందని చేపట్టిన సర్వే పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. బాల సంజీవిని యాప్ లో 16 వేల మంది చంటి పిల్లల ఆధార్ పెండింగ్లో ఉన్నాయని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడిని ఆదేశించారు.

# కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిను ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు ప్రతినిధి**
**ఫిబ్రవరి 17 (రిపబ్లిక్ న్యూస్):**



కర్నూలు నగరంలోని కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్థులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు.వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల పై ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్సైలు షమీర్ భాషా, చంద్రశేఖర్, గోపినాథ్ , పోలీసుసిబ్బంది ఉన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



మహానంది, ఫిబ్రవరి 17,(రిపబ్లిక్ న్యూస్): మహానందిలో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కోరుతూ సీఎం చంద్రబాబు నాయుడుకు శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర రెడ్డి, మహానంది ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ మేరకు వారు సోమవారం అమరావతి సచివాలయం చేరుకుని సీఎం చంద్రబాబును కలిసి మహానందీశ్వరుడి బ్రహ్మోత్సవాల



ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం మహానందిలో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు ఇటీవల భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రణాళికపై చర్చించారు. మహానందిలో జరుగుతున్న అభివృద్ధి పనులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సీఎం చంద్రబాబుకు వివరించారు. వేద పండితులు రవిశంకర్ అవధాని , నాగేశ్వర శర్మ, ఉప ప్రధాన అర్చకులు మూలస్థానం శివశంకర శర్మ, నాగమల్లయ్య, సీఎం చంద్రబాబు నాయుడుకు స్వామి అమ్మవారి మెమెంటో అందించి ఆశీర్వచనాలు చేసి స్వామి అమ్మవారి ప్రసాదాలు అందించారు.

# జర్నలిస్ట్ రామారావు పైన దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి...

## జర్నలిస్టులపైన భౌతిక దాడులను నియంత్రించండి.. ముక్త కంఠంతో దాడులను ఖండించిన వర్కింగ్ జర్నలిస్టులు..





**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 17, రిపబ్లిక్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం ప్రజాశక్తి విలేకరి రామారావు పైన జరిగిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేయాలని సోమవారం నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రామారావు పై జరిగిన దాడిని అడిషనల్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ తరహా దాడులే నంద్యాల జిల్లాలో కూడా అక్కడక్కడ జరుగుతున్నాయని దాడులను నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు అడిషనల్ ఎస్పీని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లాలో మక్కువ మండలం ప్రజాశక్తి విలేఖరి రామారావు అక్కడ జరుగుతున్న సంఘటనల పైన, అవినీతి అక్రమాల పైన వార్తలు రాసినందుకు స్థానిక మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు విలేకరిని పిలిపించి దాడి చేసి, మాపైన వార్తలు రాస్తే నిన్ను చంపుతామని బెదిరించారన్నారు. తక్షణమే గల్ల వేణుగోపాలనాయుడు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తామని, జర్నలిస్టులను స్వేచ్ఛగా వార్తలు రాసుకునేలా వాతావరణాన్ని కల్పించాలని, ఎక్కడ కూడా టిడిపి నాయకులు కార్యకర్తలు దాడులు చేయొద్దని ఒకవైపు చెప్తుంటే, మరోవైపు స్థానిక నాయకులు ఎమ్మెల్యేలు జర్నలిస్టులను భయభ్రాంతులకు చేసి వారి ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జర్నలిస్టులపై దాడులు చేయడం మానుకోవాలని, స్వేచ్ఛగా నిర్భయంగా వార్తలు రాసుకునేలా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని, జర్నలిస్టుల రక్షణ కోసం దాడుల నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు కోరారు. అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబుకు వినతిపత్రం సమర్పించిన వారిలో ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ మౌలాలి, సస్య టీవీ



బ్యూరో మధు, 10 టీవీ రిపోర్టర్ చంటి సాక్షి టీవీ స్టాఫ్ రిపోర్టర్ ప్రదీప్, మహా టీవీ స్టాఫ్ రిపోర్టర్ కుమార్ 6 టీవీ స్టాఫ్ రిపోర్ట్ శరత్, ఐ న్యూస్ ఛానల్ రిపోర్టర్ సురేష్,రాజ్ న్యూస్ విజయ్,ఆర్ కే 9 న్యూస్ స్టాఫర్ శివరాం,జీ న్యూస్ రిపోర్టర్ గణేష్,సాక్షి వీడియో జర్నలిస్ట్ రఘు,ఆంధ్ర ప్రభ విలేకరి అరుణ్, మన దండోరా స్టాఫ్ రిపోర్టర్ జాషువా బాబు, ఎం రాజు,తెలుగు వార్త విలేకరి ప్రియాంక, సీమ రత్నం పత్రిక విలేకరి లక్ష్మి, వి వి డి ఛానల్ రిపోర్టర్ అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు..

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com